వర్షపాతం లోటు.. సాగుకు చేటు

సుల్తానాబాద్: జిల్లాలో వానాకాలం సాగును వర్షాభావ పరిస్థితులు వెంటాడుతున్నాయి. కొద్ది రోజుల క్రితం కురిసిన ఓ మోస్తరు వర్షంతో రైతుల ఆశలు చిగురించాయి. జిల్లావ్యాప్తంగా మూడు మండలాల్లో అత్యధికంగా కురవగా.. పది మండలాల్లో తక్కువ వర్షం కురిసినట్టు వాతావరణ శాఖ ప్రకటించింది. అన్ని ప్రాంతాల్లో అనుకున్న మేర వర్షాలు కురవలేదు. అడపాదడపా కురుస్తున్న వర్షాలు పత్తి పంటకు జీవం పోస్తున్నాయి. కానీ నారుమడులు పోసిన రైతులు చెరువులు నిండకపోవడంతో సాగు ప్రశ్నార్థకమవుతోందని ఆందోళన చెందుతున్నారు. కరెంటు బావుల వద్ద ఉన్న ప్రాంతాల్లో మాత్రం నాట్లు వేసేందుకు సన్నద్ధమవుతున్నారు. నారుమళ్లలో నారు పోసి సుమారు 15 నుంచి 20 రోజులు కావస్తుండడంతో.. ఆకాశం వైపు వర్షం కోసం


ఎండిపోతున్న పత్తి

చూడాల్సిన పరిస్థితి ఉంది. ఈ ఏడాది రైతులకు సబ్సిడీ ద్వారా జీలుగ, పచ్చి రొట్టె, జనుము విత్తనాలను సరఫరా చేశారు. అవి పొలంలో పోసి సుమారు 20 రోజులు కావస్తుండడంతో దున్నాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా వరి, పత్తి, మొక్కజొన్న, వాణిజ్య పంటలు ఇప్పటి వరకు 58,460 ఎకరాల్లో సాగయింది. ముసురు వానలు, చిరుజల్లులు రైతుల్లో ఆశలు రేపుతున్నాయి. భారీ వర్షాలు కురిస్తే పంటలు సాగయ్యే అవకాశముంది.

జిల్లాలో జూన్ నెల వర్షపాతం

- జూన్ నెలలో సాధారణంగా 114.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాలి.
- జూన్ 1 నుంచి జూన్ 30, 2025 వరకు జిల్లాలో 83.3 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదైంది.
- ఇది సాధారణ వర్షపాతం కంటే 27 మిల్లీ మీటర్లు తక్కువ.
- జిల్లాలోని పది మండలాల్లో సాధారణం కంటే చాలా తక్కువ వర్షపాతం నమోదైంది.

రైతులు అధైర్యపడొద్దు



వర్షం కురవలేదని రైతులు అధైర్యపడొద్దు. ఈనెలలో వర్షం కురిసే అవకాశాలున్నాయి. ఆగస్టు నెలతోపాటు సెప్టెంబర్ మొదటి వారం వరి నాట్లు వేసుకోవచ్చు. మరిన్ని రోజుల్లో వర్షాలు కురిసే అవకాశముంది.
– ఆదిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి, పెద్దపల్లి

ఎండిపోతున్నాయి



నారుమడులు ఎండిపోతున్నాయి. ఎస్సారెస్పీ ద్వారా నీటిని విడుదల చేసి ఆదుకోవాలి. వర్షాలు కురిసి నెమ్మదించడంతో ఆందోళన చెందుతున్న. నాటు వేసే దశకు వచ్చినా మబ్బుల వైపు చూడాల్సిన పరిస్థితి ఉంది.
– ఆకుల స్వామి వివేక్‌పటేల్, అంకంపల్లి, రైతు



సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని గ్రామాల్లో తారు రోడ్లు కేజీవీల్స్ ట్రాక్టర్లతో ధ్వంసమవుతున్నాయి. అధికారులు ట్రాక్టర్ల యజమానులకు అవగాహన కల్పించడంతోపాటు జరిమానాలు విధించినా యథేచ్ఛగా రోడ్లపై కేజీవీల్స్‌తో ట్రాక్టర్లు తిరగడంతో నాశనమవుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

క్లుప్తంగా

దరఖాస్తులు ఆహ్వానం

రామగుండం: పట్టణంలోని ఆదర్శ విద్యాలయంలో పీజీటీ గణితం బోధించేందుకు తాత్కాలిక ప్రాతిపదికన, హవర్లీ బేస్‌లో విధులు నిర్వర్తించేందుకు ఆసక్తి ఉన్న విద్యావంతుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ పంబాల సదానందంయాదవ్ తెలిపారు. 9–12వతరగతి వరకు గణిత సబ్జెక్టు బోధనకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఎమ్మెస్సీ(గణితం), బీఎడ్ తప్పనిసరిగా ఉండాలన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి


సభ్యత్వ నమోదు చేస్తున్న శ్రీనివాస్‌రావు

సుల్తానాబాద్: సీపీఎస్‌ను ప్రభుత్వం రద్దు చేయాలని తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్యాల శ్రీనివాస్‌రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో తపస్ సభ్యత్వ నమోదు నిర్వహించారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు చెన్నమనేని దిలీప్‌రావు, రమేశ్ బాబు, ఉమాశంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధికి సహకరించాలి


జేసీబీతో పూడికతీత పనులు

సుల్తానాబాద్: పట్టణ అభివృద్ధికి ప్రతీ ఒక్కరు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేశ్ అన్నారు. సోమవారం పలు ప్రాంతాల్లో డ్రైనేజీలు మట్టితో కూడుకుపోవడంతో జేసీబీ సహకారంతో తీయించారు. 6వ వార్డులో తడి, పొడి చెత్తపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నాగరాజు, నారాయణ, అంజలి, రాజ్‌కుమార్, శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.

గ్రామాల్లో బీఆర్ఎస్‌కు ఆదరణ


మాట్లాడుతున్న రఘువీర్‌సింగ్

జూలపల్లి: అమలు చేయలేని హామీలిచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం పేదల అభివృద్ధి మరిచిందని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు రఘువీర్‌సింగ్ అన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లో బీఆర్ఎస్‌కు ఆదరణ పెరిగిందన్నారు. నాయకులు కంది చొక్కారెడ్డి, విసారపు వెంకటేశం, లోక రవీందర్‌రెడ్డి, తమ్మడవేని మల్లేశం, పెద్ది భరత్ తదితరులున్నారు.

ఎన్టీపీసీలో ఆర్ఈడీ పర్యటన

జ్యోతినగర్: ఎన్టీపీసీ సదరన్ రీజియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏకే మనోహర్ సోమవారం స్థానిక ప్రాజెక్టులో పర్యటించారు. రామగుండం–తెలంగాణ ప్రాజెక్టుల చీఫ్ జనరల్ మేనేజర్ అలోక్ కుమార్ త్రిపాఠి, అధికారులు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం థర్మల్ ప్రాజెక్టులోని 200 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం గల రెండో యూనిట్, 500 మెగావాట్ల ఐదో యూనిట్ ఈఎస్‌పీల ఏర్పాటును ఆయన పరిశీలించారు. విద్యుత్ ఉత్పత్తి, ఉత్పాదకతపై ఉన్నతాధికారులు, ఎన్టీపీసీ మజ్దూర్ యూనియన్(ఉద్యోగ గుర్తింపు సంఘం) నాయకులతో చర్చించారు. మంగళవారం ఆయన మొక్కలు నాటుతారు.


పీఆర్ ఏఈఈని నియమించండి

ఓదెల: పంచాయతీరాజ్ ఏఈఈని నియమించాలని మండల ప్రజలు ఉన్నతాధికార్లను కోరుతున్నారు. ఇంతకుముందు పని చేసిన పీఆర్ ఏఈఈ ఏసీబీకి చిక్కారు. ఏఈఈని నియమించకపోవడంతో అభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మృతుల పేర్లను తొలగించండి

జ్యోతినగర్: రామగుండం కార్పొరేషన్ పోలింగ్ బూత్ నంబర్లు 40, 42కు సంబంధించి 5 సంవత్సరాలుగా ఓటరు జాబితాలో మృతుల పేర్లను తొలగించలేదని కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందించినట్లు డీసీసీ అధికార ప్రతినిధి వెంగల బాపు అన్నారు.

తొగర్రాయి వాసికి అవార్డు



సుల్తానాబాద్ రూరల్: తొగర్రాయి గ్రామానికి చెందిన ఫొటోగ్రాఫర్ పచ్చునూరి అశోక్ మైండ్ సపోర్ట్ హిప్నోసిస్ అండ్ కౌన్సిలింగ్ ద్వారా హిప్నోథెరపిస్టు కిక్ స్టార్ట్ అవార్డును హైదరాబాద్‌లో ఆదివారం రాత్రి అందుకున్నారు. హిప్నోథెరపిస్టులను తీర్చిదిద్దడం, సైకాలజిస్టులకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం సంస్థ ముఖ్య ఉద్దేశం కాగా.. ఫొటోగ్రాఫర్‌గా అశోక్ చేసిన సేవకు గాను అవార్డును సంస్థ ఫౌండర్ డైరెక్టర్ శశికిరణ్ చేతుల మీదుగా అందుకున్నారు.

మల్లాపూర్‌లో కేంద్ర బృందం పర్యటన


పరిసరాలు పరిశీలిస్తున్న కేంద్ర బృందం

ధర్మారం: స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ 2025లో భాగంగా కేంద్ర బృందం మల్లాపూర్ గ్రామంలో సోమవారం పర్యటించింది. బృందం సభ్యులు స్వచ్ఛ భారత్‌కు సంబంధించిన పారిశుధ్య సర్వే చేశారు. 16 ఇళ్లు, ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, పంచాయతీ కార్యాలయం, సామూహిక మరుగుదొడ్డి, సెగ్రిగేషన్ షెడ్లను పరిశీలించారు. మండల పరిషత్ అధికారి ప్రవీణ్‌కుమార్, మండల పంచాయతీ అధికారి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం వద్దు


కేశనపల్లిలో కార్యదర్శికి సూచనలు చేస్తున్న డీఎల్‌పీవో

ముత్తారం: కేశనపల్లి, పారుపల్లిలో సోమవారం మంథని డీఎల్‌పీవో సతీశ్ పర్యటించారు. పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని స్థానిక కార్యదర్శులకు సూచించారు. ఎంపీడీవో సురేశ్, కార్యదర్శి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం


కోఆర్డినేటర్‌ను సన్మానిస్తున్న యోగా అభ్యాసకులు

ధర్మారం: మండల కేంద్రంలో హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ కోఆర్డినేటర్ దంపతులు ఇమ్మడిశెట్టి మల్లేశం, నాగలక్ష్మిని సోమవారం ఉదయం యోగా కేంద్రంలో అభ్యాసకులు ఘనంగా సన్మానించారు. సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్న మెడిటేషన్, సత్సంగ్ కార్యక్రమంలో భాగంగా యోగా గురువు జంగిలి సుధాకర్ ఆధ్వర్యంలో అభ్యాసకులు సత్కరించారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎలగందుల అశోక్ పాల్గొన్నారు.

ఎలిగేడు: ఇటీవల తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ మీడియా అడ్వయిజరీ కమిటీ మెంబర్‌గా ప్రమాణ స్వీకారం చేసి మొదటిసారిగా కరీంనగర్‌కు వచ్చిన ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు బుర్ర ఆంజనేయులుగౌడ్‌ను ఆయన నివాసంలో సోమవారం భరోసా స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో సన్మానించారు. అధ్యక్షుడు అకినపల్లి నాగరాజు మాట్లాడుతూ.. ఈ నియామకం మన ప్రాంతానికే గర్వకారణమన్నారు.

గోదావరిఖనిటౌన్: జూన్ నెలకు గాను అత్యధిక ఇంధనం ఆదా చేసిన గోదావరిఖని డిపోకు చెందిన ఇద్దరు డ్రైవర్లు ఎం.ఎల్.నారాయణ, ఎ.శ్రీనివాస్ ఎంపికయ్యారు. వీరికి ప్రోత్సాహకంగా డిపో ఆవరణలో నగదు పురస్కారంతో సన్మానించారు. డిపో మేనేజర్ ఎం.నాగభూషణం మాట్లాడారు. అసిస్టెంట్ మేనేజర్(ట్రాఫిక్) కె.గీతాకృష్ణ, అసిస్టెంట్ ఇంజనీర్(మెకానికల్) ఎం.సంధ్యారాణి, ఉద్యోగులు పాల్గొన్నారు.

డీలర్లతో వీడియో కాన్ఫరెన్స్



ముత్తారం: ముత్తారంలోని రైతు వేదిక కార్యాలయంలో సోమవారం ఫర్టిలైజర్ డీలర్లకు నానో యూరియాపై వీడియో కాన్ఫరెన్స్ జరిగింది. జిల్లా వ్యవసాయాధికారి నానో యూరియా ఆవశ్యకత, ఈ మిషన్ ద్వారా క్రయవిక్రయాలపై వివరించారు. మండల వ్యవసాయాధికారి అనూష, ఏఈవోలు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం



కమాన్‌పూర్: మండల కేంద్రంలో మండల మహిళ శక్తి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. వైద్యులు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులను అందజేశారు. అమ్మకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏపీఎం శైలజశాంతి, డాక్టర్ సల్మాబేగం, సీసీ శ్రీనివాస్, ఏల్‌టీ శారద తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ పరామర్శ



పెద్దపల్లిరూరల్: పట్టణంలో ఆదివారం జరిగిన పెద్దమ్మ తల్లి బోనాల జాతరలో జరిగిన గొడవలో గాయపడ్డ గంగుల సంతోష్‌ను ఎంపీ వంశీకృష్ణ సోమవారం పరామర్శించారు. స్థానిక ఎమ్మెల్యే, పోలీసు అధికారులతో మాట్లాడి వివాదానికి తెరపడేలా చూస్తానన్నారు.

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం ఎరువుల కర్మాగారంలో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కాంగ్రెస్ నాయకుడు ప్రతాప్‌రాజ్ పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణకు వినతిపత్రం అందించారు.

ఓదెల: కొనగొండ గ్రామంలో ఇటీవల మృతిచెందిన శ్రీరాముల మొండమ్మ(82) కుటుంబాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ జెడ్పీటీసీ గంట రాములుయాదవ్ సోమవారం పరామర్శించారు. మృతురాలి కుమారుడు సీనియర్ జర్నలిస్టు శ్రీరాముల కొమురయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నాయకులు మద్దెనవేని రవి, ఐలయ్య, రమేశ్ ఉన్నారు.

గోలివాడ జాతర కమిటీ వ్యవస్థాపక సభ్యుడి మృతి

రామగుండం: అంతర్గాం గోలివాడ గ్రామానికి చెందిన గోలివాడ శ్రీసమ్మక్క, సారలమ్మ జాతర వ్యవస్థాపక కమిటీలో ముఖ్య ప్రతినిధి ఆవుల చంద్రయ్యయాదవ్(78) అనారోగ్యంతో సోమవారం మృతిచెందాడు. 30 ఏళ్లుగా జాతర నిర్వహణలో ముఖ్య భూమిక పోషించిన చంద్రయ్య సేవలను పలువురు కొనియాడారు. భౌతికకాయాన్ని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సందర్శించి నివాళి అర్పించారు. బీఆర్ఎస్ కార్మిక సంఘం ప్రతినిధి కౌశిక హరి, మాజీ కార్పొరేటర్ కౌశిక లత, మాజీ జెడ్పీటీసీ ఆముల నారాయణ, మాజీ ప్రజాప్రతినిధులు, ఫొటోగ్రాఫర్ల సంఘం ప్రతినిధులు తదితరులు నివాళి అర్పించారు.

నేత్రదానం

జ్యోతినగర్: ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలోని మేడిపల్లి గ్రామంలో ఈనెల 13న రాత్రి ఆత్మహత్య చేసుకున్న సింగం మల్లికార్జున్‌గౌడ్(40) అనే సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుడి నేత్రాలను కుటుంబ సభ్యులు సోమవారం ఉదయం దానం చేశారు. మృతుడి నేత్రాలను దానం చేయడానికి కుటుంబ సభ్యులు అంగీకారం తెలపడంతో.. ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్‌నాయక్ సహకారంతో నేత్రాలను సేకరించి హైదరాబాద్‌కు తరలించారు.

ఉపాధిహామీ పథకంలో పండ్ల తోటల పెంపకం

రామగుండం: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకంలో భాగంగా అర్హులైన జాబ్ కార్డు కలిగిన కూలీలకు పలు పథకాలను ప్రవేశపెట్టారని ఎంపీడీవో బైరి వేణుమాధవ్, ఈజీఎస్ ఏపీవో రమేశ్ తెలిపారు. పండ్ల తోటల పెంపకం, పశువులు, మేకలు, గొర్రెల షెడ్ల నిర్మాణం, పౌల్ట్రీఫామ్, అజోలా పెంపకం వంటివి నిర్మించుకునే అవకాశముందన్నారు. జాబ్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం, చిన్న, సన్నకారు రైతు సర్టిఫికెట్, వెటర్నరీ డాక్టర్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, బ్యాంకు పాసు పుస్తకం జిరాక్స్ పత్రాలు దరఖాస్తు ఫారానికి జతపరచాలని సూచించారు.

రుద్రాభిషేకం


ఆలయంలో అన్న ప్రసాదం స్వీకరిస్తున్న భక్తులు

జూలపల్లి: మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం అర్చకుడు ఉద్దండ నవీన్ రుద్రాభిషేకం నిర్వహించారు. భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అన్న ప్రసాదం వితరణ చేశారు. ఆలయ కమిటీ సభ్యులు పొట్టాల మల్లేశం, వెంకటరమణ, అనిల్, వజ్రారెడ్డి పాల్గొన్నారు.

స్వీట్లు పంపిణీ


స్వీట్లు పంపిణీ చేస్తున్న నాయకులు

గోదావరిఖని: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేయడాన్ని హర్షిస్తూ ఆర్జీవన్ ఏరియా బీసీ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం జీఎం కార్యాలయంలో స్వీట్లను పంపిణీ చేశారు. నాయకులు వూట్ల దేవాచారి, పల్లె అంజయ్య, భాషబోయిన పద్మ, ఇజ్జగిరి రాజు, నాగేశ్వరచారి, ఎం.రమేశ్, సురేశ్, మహ్మద్, సత్యనారాయణ పాల్గొన్నారు.

కోటకు నివాళి



యైటింక్లయిన్‌కాలనీ: బీజేపీ మాజీ ఎమ్మెల్యే, నటుడు కోట శ్రీనివాసరావు చిత్రపటానికి యైటింక్లయిన్‌కాలనీ శ్రేణులు సోమవారం స్థానిక బీఎంఎస్ కార్యాలయంలో నివాళి అర్పించారు. ఆకుల శశికుమార్, మూకిరి రాజు, ఎస్‌కే పాషా, వెంకటేశ్, దాసరి శ్రీనివాస్, కుమార్, శంకర్, సాయి ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

మంథని బస్టాండులో చోరీ

మంథని: మంథని ఆర్టీసీ బస్టాండులో సోమవారం మల్లెపల్లి గ్రామానికి చెందిన రాజయ్య చేతిలో పట్టుకున్న రూ.50వేలు కవరును గుర్తుతెలియని దొంగ ఎత్తుకెళ్లాడు. రాజయ్య బంధువు కరీంనగర్‌లోని ఓ ఆస్పత్రికి చికిత్స పొందుతుండగా.. వైద్య ఖర్చుల కోసం రూ.50వేలను ఓ కవర్లో పెట్టుకొని మంథని ఆర్టీసీ బస్టాండుకు కరీంనగర్ వెళ్లేందుకు వచ్చాడు. గమనించిన గుర్తుతెలియని దొంగ రాజయ్య చేతిలోని కవరును గుంజుకొని పారిపోయాడు. రాజయ్య మంథని పోలీసులకు ఫిర్యాదు చేశాడు.


సమస్యల పరిష్కారానికి కృషి

పాలకుర్తి: మండల కేంద్రంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని మక్కాన్‌సింగ్ సేవాసమితి అధ్యక్షురాలు మనాలితా కూర్ అన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను సోమవారం గ్రామస్తులనడిగి తెలుసుకున్నారు. రహదారి గుంతలమయమైందని, వీధి దీపాల్లేక చీకట్లో ఇబ్బందులు పడుతున్నామన్నారు.

బూట్లు అందజేత

జూలపల్లి: కాచాపూర్‌లోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు గ్రామానికి చెందిన దాతలు మామిడి సత్యనారాయణ, బట్టు రాజ్‌కుమార్, గాండ్ల రమేశ్, మామిడి తిరుపతి బూట్లు అందజేశారు. మండల విద్యాధికారి సరస్వతి, మాజీ సర్పంచ్ ఎల్లయ్య పాల్గొన్నారు.

కూరగాయల మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సంపత్



కోల్‌సిటీ: గోదావరిఖని కొత్త కూరగాయల మార్కెట్‌లోని రిటైలర్స్ వెజిటేబుల్ మర్చంట్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు కొత్త కమిటీని ఎన్నుకునేందుకు సోమవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. గౌరవ అధ్యక్షుడిగా మహంకాళి స్వామి, ముఖ్య సలహాదారులుగా ఆడెపు దశరథం, ఆడెపు వీరేశం, లీగల్ అడ్వయిజర్‌గా వెల్పుల మురళీధర్‌రావుయాదవ్, అసోసియేషన్ అధ్యక్షుడిగా కలవేని సంపత్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గద్దల శశిభూషణ్, ప్రధాన కార్యదర్శిగా తాటిపెల్లి దేవేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా చిదురాల మురళి, చిర్ర సంపత్‌రెడ్డి, కోశాధికారిగా భీమనపల్లి సతీశ్, సంయుక్త కార్యదర్శిగా కోనే నవీన్, సామల జ్యోతి, నిమ్మకాయల వెంకటేశ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా దేవేందర్, ఆర్కే, చింతకింది శ్రీను, కోడం రమాదేవి, సభ్యులుగా ఎండీ శరత్, గడియారం పోచమ్మ, కేతమ్మ, శ్యామ్, ప్రసన్న, ఎండీ యాకుబ్‌ను ఎన్నుకున్నారు.

సింగరేణి వార్తలు

అత్యవసర పరిస్థితుల్లో స్పందించాలి


మాట్లాడుతున్న రెస్క్యూ జీఎం శ్రీనివాస్‌రెడ్డి

గోదావరిఖని: సింగరేణి అందిస్తున్న రెస్క్యూ శిక్షణను సద్వినియోగం చేసుకొని అత్యవసర పరిస్థితుల్లో దీటుగా స్పందించేందుకు ముందుకు రావాలని రెస్క్యూ జీఎం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం సింగరేణి రెస్క్యూ మహిళా రెండో బ్యాచ్‌కు శిక్షణను మెయిన్ రెస్క్యూ స్టేషన్‌లో ప్రారంభించారు. ప్రాజెక్టు అధికారి శ్రీనివాస్, రెస్క్యూ సూపరింటెండెంట్ రాజేందర్‌రెడ్డి, ట్రైనర్లు మూర్తి, తిరుపతి, కిషన్‌రావు, సాజిద్ అలీ, మురళి తదితరులు పాల్గొన్నారు.

మందులు అందుబాటులో ఉంచాలి


చీఫ్ మెడికల్ ఆఫీసర్‌ను కలిసిన నాయకులు

గోదావరిఖని: కార్మిక కుటుంబాలకు మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య కోరారు. సోమవారం కొత్తగూడెం ఏరియా ఆసుపత్రిలో సీఎంవోను కలిసి వినతిపత్రం అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులకు వెంటనే మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి మెడికల్ ఇన్వాలిడేషన్ చేయాలన్నారు. మద్దీ ఎల్లాగౌడ్, సలేంద్ర సత్యనారాయణ, బి.సుదర్శన్, రంగు శ్రీను తదితరులున్నారు.

బహుజనగణమన పుస్తకావిష్కరణ


పుస్తకం ఆవిష్కరిస్తున్న పుట్ట మధు

మంథని: బీసీలను చైతన్యపరిచేలా బహుజనగణమన పుస్తకాన్ని జూలూరి గౌరిశంకర్ రచించారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు. మంథనిలో సోమవారం పుస్తకాన్ని ఆవిష్కరించారు. బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రామగిరి: సెంటినరీకాలనీ అంబేడ్కర్ పూలే చౌక్‌లో సోమవారం జూలూరి గౌరిశంకర్ రచించిన బహుజనగణమన పుస్తకాన్ని బహుజన నాయకులు ఆవిష్కరించారు. బడుగు, బలహీనవర్గాల బాధలతోపాటు బహుజనులకు రాజ్యాధికార ఆవశ్యకతను కవితా సంపుటి రూపంలో తన భావాలను ఈ పుస్తక రూపంలో వ్యక్తపరిచారు. కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్, మ్యాదరబోయిన కుమార్‌యాదవ్, కాపురబోయిన భాస్కర్, ఆసం తిరుపతి, బుర్ర శంకర్, దర్ముల రాజసంపత్, కాట అనిల్, బీసగౌని శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి: జూలూరు గౌరిశంకర్ రచించిన బహుజనగణమన అనే పుస్తకాన్ని స్థానిక బీఆర్ఎస్ నాయకులు కన్నాల గ్రామంలో సోమవారం ఆవిష్కరించారు. అతిఖ్, ఖాదర్‌పాషా, బండారి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కమాన్‌పూర్: జూలూరు గౌరిశంకర్ రచించిన బహుజనగణమన అనే పుస్తకాన్ని సోమవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఆవిష్కరించారు. తాటికొండ శంకర్, బొమ్మగాని అనిల్, గుర్రం లక్ష్మమల్లు తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై స్వామి

పాలకుర్తి: బసంత్‌నగర్‌లోని ఆలీవర్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో విద్యార్థులకు సోమవారం బసంత్‌నగర్ పోలీసుల ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగంతో ఎదురయ్యే అనర్థాలపై ఎస్సై స్వామి వివరించారు. పాఠశాల కరస్పాండెంట్ జాఫర్‌బేగ్, ఉపాధ్యాయులు లక్ష్మణ్, రమేశ్‌రాయ్, పోలీస్ సిబ్బంది సురేశ్, శేఖర్ పాల్గొన్నారు.

పిచ్చి మొక్కలు తొలగించారు



సాక్షి స్పందన

జ్యోతినగర్: రామగుండం కార్పొరేషన్ ఐదో డివిజన్ నర్రాశాలపల్లెలో అంతర్గత రోడ్లలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలని సోమవారం సాక్షిలో కథనం ప్రచురితమైంది. స్పందించిన మున్సిపల్ అధికారులు పిచ్చి మొక్కలను తొలగించారు.

గ్రీన్ డే వేడుకలు



పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని గాయత్రి విద్యానికేతన్ పాఠశాలలో సోమవారం గ్రీన్ డే వేడుకలు నిర్వహించారు. పరిసరాల పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేలా కార్యక్రమాన్ని నిర్వహించామని విద్యాసంస్థల అధినేత శ్రీనివాస్, కరస్పాండెంట్ రజని తెలిపారు. విద్యార్థులు పాటలు, నాటికలు, డ్రాయింగ్ ప్రదర్శనలిచ్చారు.

సోలార్ వద్దు

పెద్దపల్లిరూరల్: రాఘవాపూర్ గ్రామంలో సోమవారం అంత్యక్రియలు నిర్వహించడం వివాదంగా మారింది. శ్మశాన వాటికకు కేటాయించిన స్థలంలోనే అంత్యక్రియలు జరపాలంటూ పోలీసులు అడ్డు చెప్పారు. అయితే తాము ఎప్పటినుంచో ఇక్కడే అంత్యక్రియలు నిర్వహించుకుంటున్నామని, ఇపుడు కూడా ఇక్కడే చేస్తామంటూ గ్రామ పెద్దలు రూరల్ ఎస్సై మల్లేశ్‌కు తేల్చి చెప్పారు. సీఐ ప్రవీణ్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ అక్కడకు చేరుకొని గ్రామస్తులను సముదాయించేందుకు యత్నించారు. వారు వినకపోవడంతో చేసేదేమీ లేక వెనుదిరిగారు. అంత్యక్రియలు జరుపుకునే స్థలంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవడం సరికాదని నాయకులు లక్ష్మణ్, శ్రీకాంత్ పేర్కొన్నారు.

కాళేశ్వరం కాదు.. కూళేశ్వరం ప్రాజెక్టు

గోదావరిఖని: కేసీఆర్ కట్టింది కాళేశ్వరం కాదని, కూళేశ్వరం ప్రాజెక్టని కాంగ్రెస్ నాయకులు మహంకాళి స్వామి, గట్ల రమేశ్ విమర్శించారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.